18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 22 అక్టోబర్ 2024
పేజీలు : 9

## వుడా ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...

- వుడా ద్వారా జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 493 గ్రామాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతాయి
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి
- వుడా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా ప్రజల తరుపున ధాన్యవాదాలు తెలిపిన స్పీకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(అక్టోబర్ 21):వికారాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వుడా) ఏర్పాటు పట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.వుడా ఏర్పాటు ద్వారా వికారాబాద్ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలు, 493 గ్రామాలలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పట్టణాల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించవచ్చునని వెల్లడించారు. మిగతా 2లో

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు...

- సమయానికి ముందే పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్టు వెల్లడించిన కలెక్టర్ శశాంక
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రాజేంద్రనగర్ డిసిపి.. శ్రీనివాస్



మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షలు పోలీసు బందోబస్తు నడుమ సోమవారం ప్రశాం తంగా ముగిశాయి గ్రూప్ -1పరీక్షలు వాయిదా వేయాలని గ్రూప్ -1 విద్యార్థులు ఆందోళన చేపట్టిన నేప థ్యంలో పరీక్ష సమయానికి ముందే ఉదయం జిల్లా కలెక్టర్ శశాంక్ పరీక్ష కేంద్రాలను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సం బంధిత అధికారి పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ లను ఆదేశించారు ఈనెల 21 నుంచి 27 వరకు నిర్వహించే ప్రతి పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్ లను తాసిల్దార్లు ఆదేశించారు. మిగతా 2లో



# నాకు దమ్ము ఉందీ... దాతలు ఉన్నారు..!

- అందరినీ కలుపుకుని అభివృద్ధి చేస్తా
- రాజకీయ అవినీతికి చరమగీతం పాడుతా
- నిరుపేదను ఎమ్మెల్యే అయ్యా..జీవితానికి ఇది చాలు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 21): ఒకసారి నిర్ణయం తీసుకున్న తరువాత వెనకడుగు వేయకుండా దానిని అమలు చేసే దమ్మూ ధైర్యం తనకు ఉన్నాయని సమాజంలో ఉన్న అందరినీ కలుపుకుపోయి అభివృద్ధి చేసి చూపెడతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పటట్టంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతోప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాల భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో ప్రకటించారు. మిగతా 2లో

## జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలు ప్రశాంతం

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్లు, రాచకొండ సీపీ
- ఏర్పాట్లు బాగుః అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి
- ఆల్ ది బెస్ట్ చెప్పిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- మొదటి రోజు 5,779 మంది అభ్యర్థులు గైర్ హాజర్



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సీపీ సుదీర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు అలాగే, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (ఐ. పీ.ఎస్ ) లు సోమవారం గ్రూప్ – 1 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మిగతా 3లో

## ఓటర్ జాబితాకు సంబంధించిన

# స్వీప్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

- 2025 జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలి
- వీసీ ద్వారా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు




వీసీ ద్వారా మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(అక్టోబర్ 21):జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. వికారాబాద్‌లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్,సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని అన్నారు.పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్‌లకు ఆదేశించారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొ నేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024 -25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. మిగతా 2లో



కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 పరీక్షలు...



**మొదటిపేజీ తరువాయి...** సమయం ప్రకారం వచ్చిన అభ్యర్థులని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతించవద్దని అన్నారు మొయినాబాద్ మండల పరిధిలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆయన ఆయా కేంద్రాలను సందర్శించి పరీక్ష రాసేందుకు వచ్చినా అభ్యర్థులతో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 1200 అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 768 మంది భాస్కర ఇంజనీరింగ్ కళాశాలలో 816 అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 500 మంది విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 984 అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 627 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు పరీక్ష హాల్లోకి ఒక గంట ముందే అభ్యర్థులను అనుమతించారు ఈ సందర్భంగా అభ్యర్థులను నిర్వాహకులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల వద్ద మాట్లాడుతూ అభ్యర్థులు ఎలాంటి అపుహలకు గురికాకుండా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో అధికారులను ఆయన అభినందించారు అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ చిలుకూరు రెవెన్యూ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆమె సందర్శించి అభ్యర్థులు పరీక్ష రాస్తున్న పరీక్ష విధానాన్ని పరిశీలించారు కలెక్టర్ తో పాటు మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ చేవెళ్ల తాసిల్దార్ కృష్ణ ఏసిపి కిషన్ సిఐ పవన్ కుమార్ రెడ్డి ఎస్సై నర్సింలు ఉన్నారు.



# నాకు దమ్ము ఉందీ... దాతలు ఉన్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** ఇందులో బాగంగానే సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్సి ప్రో.కోదండరాంతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో ప్రభుత్వ కళాశాల నూతన భవన నిర్మాణం చేయాలని సంకల్పించానని, ఇందుకు ప్రతి ఒక్కరు తనకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను విధ్వంసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక విద్య వైద్యం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. న వ సమాజ నిర్మాణం కేవలం విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కారని, వారు చేసే మంచి కార్యక్రమాలే సమాజంలో వారికి గొప్ప పేరు తెచ్చిపెడుతుందన్నారు. తాను ఎమ్మెల్యే అన్న విషయాన్ని పక్కనపెట్టి ఎవరు ఏమనుకున్నా ఉన్నది ఉన్నట్టే మాట్లాడతానని అన్నారు. ఒకరు వేలెత్తి చూపకుండా మంచి వారితో కలిసి ఉంటూ మంచి మార్గంలోనే నడుస్తానని అన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఎమ్మెల్యేగా ఎదిగానని , ఈ జీవితానికి ఇది చాలన్నారు. రాజకీయ నాయకుడు అంటే ప్రజలకు సేవ చేసే వాడిగా ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. రాజకీయ అవినీతికి చరమగీతం పాడి, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, బక్కని నర్సింహులు, బి. కిష్టయ్యల సూచనలు, సలహాలు తీసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి తనకు దీవెనలు అందించి సహకరించిన వారిని చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అవినీతి లేకుండా ఆదర్శవంతమైన పరిపాలన అందించేందుకు సిద్దంగా ఉన్నానని, తనతో కలసి రావాలని పిలుపునిచ్చారు. సమాజం మనకు ఏం చేసిందనేది కాదు, మనం సమాజం కోసం ఏం చేశామన్నదే గొప్ప విషయమన్నారు. దాతల సహకారంతో మొద ట 5 కోట్ల రూపాయల వ్యయంతో కళాశాల భవనాన్ని నిర్మించాలని భావించినా ప్రస్తుతం అంచనా సుమారు 10 కోట్ల వరకు పెరిగిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికల్లా విద్యార్థులకు అన్ని హంగులతో కూడిన నూతన కళాశాల భవనం అందుబాటులోనికి తెస్తానన్నారు. అందరి సహకారంతో చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వామ్యులు కావాలని కోరారు.

### భళా వీర్లపల్లి – మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు




ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. యువత చదువు, క్రమశిక్షణ, సమాజంలో వారి భాగస్వామ్యం పట్ల ఆయన వివరించిన తీరు అందరినీ ఆలోచింపచేసింది. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేయలేని పనిని కూడా తనసోదరుడు ఎమ్మెల్యే వీర్లపల్లి చేసి చూపిస్తున్నాడని అన్నారు. నేటి రాజకీయాల్లో స్వార్థం పెరిగిపోయిందని నిస్వార్ధంగా ఇలా ప్రజలకు సేవ చేసే నాయకులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బి.కిష్టయ్య, మున్సిపల్ కమీషన ర్ చీమ వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బీజేపి నాయకులు అందె బాబయ్య, చెట్ల వెంకటేశ్, పారిశ్రామిక వేత్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్లను ఆక్రమిస్తున్న వ్యాపార నిర్వాహకులు

**– చిన్న రోడ్లల్లో డబ్బాలను వేస్తుండటంతో ప్రయాణాలు చేసేందుకు ఇబ్బందులు – చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రయాణికులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 21) : అసలే ఇరుకు రోడ్లు.. ఆపై రోడ్లను ఆక్రమించి వ్యాపార సముదాయ డబ్బాలు.. ఇరుకు రోడ్లల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. దీంతో రోడ్లు చిన్నవిగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించాల్సిన అధికారులు ఎందుకు తొలగించడం లేదని విమర్శించారు. కాళీమందిర్ నుంచి ఎస్ఎఫ్‌సీ ఆదర్శనగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు పరిస్థితి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏ ప్రధాన రోడ్డు మార్గం చూసిన ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు మండిపడుతున్నారు. అసలే ఇరుకు రోడ్లు.. ఆపై ఇలా, వ్యాపారాలు చేసుకునే డబ్బాలు రోజురోజుకు పెరిగిపోవడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వాటిని తొలగించాల్సిన కార్పొరేషన్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని స్థానికులు వారిపై మండిపడుతున్నారు. కాళీమందిర్ నుంచి ఎస్ఎఫ్‌సీ ఆదర్శనగర్ కాలనీతో పాటు పలు కాలనీలకు వెళ్లే ప్రధాన కూడలిలో ఇష్టానుసారంగా వ్యాపార సముదాయాల డబ్బాలు వెలవడంతో ఉదయం సాయంకాలం వాహనాలతో తీవ్రంగా రోడ్లు జామవుతున్నాయన్నారు. సకాలంలో ఉద్యోగాలకు వెళ్లాల్సిన వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు వారి గోడును వెల్లగక్కుతున్నారు. ఇప్పటికైనా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రమత్తును వీడి రోడ్లపై అక్రమంగా వెలిసిన డబ్బాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# వుడా ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...

**మొదటిపేజీ తరువాయి...** పట్టణాలతో పాటుగా శివారు ప్రాంతాలు, గ్రామాలలో మౌళిక వసతులు కల్పించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా మున్సిపాలిటీల పరిధిలో రవాణా సదుపాయాలు మెరుగుపర్చడంతో పాటుగా ట్రాఫిక్ సులభతరం చేయడానికి నూతనంగా ఔటర్ రింగ్ రోడ్లను నిర్మించవచ్చునని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ తయారీ చేసుకుని నూతన ఆవాసాలకు పైప్ లైన్లను, వాటర్ ట్యాంకులను విస్తరించవచ్చునని తెలిపారు.పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహంతో స్థానిక యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.వుడా ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ప్రజల తరుపున నా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు.

# ఓటర్ జాబితాకు సంబంధించిన స్వీప్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు.యువ ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్,ఎన్నికల విభాగం సుపరిండెంట్ నహమాత్ హలి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అమ్మోరు అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలి

**– నందిగామ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి**



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 21): అమ్మోరు తల్లి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని నందిగామ తాజా మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు జిల్లెల వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. సమాజహితానికి పాటుపడేవారికి అమ్మవారి దీవెనలు వుంటాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాలను అలవర్చుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండల కేంద్రంలో సోమవారం కొర్రి మైసమ్మ, పోతురాజు దేవతల బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అ మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు, భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, స్థానిక నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వంకాయల రామన్న, జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, ఈట గణేష్, చంద్రపాల్ రెడ్డి, జిల్లెల్ల దామోదర్ రెడ్డి, ఎర్ర అంజయ్య గౌడ్, రేగొండ రవీందర్ రెడ్డి, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి, రేగొండ రవీందర్ రెడ్డి, ఏకుల వెంకటయ్య, లింగం, కొమ్ము వెంకటయ్య, జంగ నరసింహులు, దేపల్లె శంకరయ్యగౌడ్ , దేపల్లె కుమార్ గౌడ్ ,చించోటి కృష్ణగౌడ్, బి కృష్ణ, టైలర్ కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, జంగయ్య గౌడ్, తుమ్మల జగన్, ఏకుల అంజయ్య, ఏకుల రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలు ప్రశాంతం

● పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్లు, రాచకొండ సీపీ ● ఏర్పాట్లు బాగుః అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ● ఆల్ ది బెస్ట్ చెప్పిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ● మొదటి రోజు 5,779 మంది అభ్యర్థులు గైర్ హాజర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు అలాగే, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (ఐ. పీ.ఎస్ ) లు సోమవారం గ్రూప్ - 1 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. నిన్నటి నుంచి గ్రూప్ - 1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. దీనితో జిల్లాలో జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

**ఏర్పాట్లు భేష్ః అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏర్పాట్లు బాగున్నాయని అన్నారు. ఉప్పల్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కాలేజీ, వాగ్దేవి డిగ్రీ కాలేజీ, మేఘా మహిళా డిగ్రీ కాలేజీలలో గ్రూప్ -1 పరీక్షల గదులను, సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసి ఉంచారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు కేటాయించిన సిబ్బంది ఫోన్లను కూడా పరీక్ష గదులలోనికి అనుమతించ కూడదని సూచించారు. పరీక్షా కేంద్రాల తనిఖీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాటు చేశామన్నారు. జే. ఎన్.టీ.యులో కస్టోడియన్ల, పోలీసు బందోబస్తుతో ప్రతి రోజు ప్రశ్న పత్రాలను కేంద్రాలకు తీసుకురావడం జరుగుతుందన్నారు.

**ఆల్ ది బెస్ట్... అదనపు కలెక్టర్ రాధికా గుప్తా**

గ్రూప్ -1 పరీక్షల తనిఖీలో బాగంగా మేడ్చెల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా కూకట్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలెజి, బాచుపల్లిలోని వి.ఎన్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, చింతల్ లోని రెయిన్ బో డిగ్రీ కాలేజీ, దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రతి పరిక్ష కేంద్రం వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసు శాఖ పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసిందన్నారు. పరీక్షా కేంద్రాలలో తిరిగి గదులను, సి.సి కెమెరాల డిజిటల్ వాచ్ లను పరిశీలించారు. దివ్యాంగ అభ్యర్థులకు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జీరాక్స్ షాపులను మూసి ఉంచారా ...? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు కేటాయించిన సిబ్బంది ఫోన్లను కూడా పరీక్ష గదులలోనికి అనుమంతించకూడదన్నారు. పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు అదనపు కలెక్టర్ రాధికా గుప్త ఈ సందర్భంగా ఆల్ ది బెస్ట్ చెప్పారు. మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి లు పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**జిల్లాలో 5,779 మంది గైర్ హాజర్**గ్రూప్ - 1 మెయిన్ పరీక్షకు మొదటి రోజు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 5, 779 మంది అభ్యర్థులు గైరాజరయ్యారు. జిల్లాలో మొత్తం 17,779 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయాల్సి ఉండగా, 12,000 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలు రాశారు.

## కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 21):
కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్నం అంబయ్యగౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు టీ.సాయలు, సయ్యద్ అంజద్ తదితరులు శాలువాలతో సన్మానించారు.




# పోలీస్ అమరవీరుల త్యాగం మరువ లేనిది...

● మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి ● పోలీస్ విధులపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహణ సదస్సు ● మేడిపల్లి పిఎస్‌ను సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మేడిపల్లి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 21):పోలీస్ అమరవీరుల త్యాగం ఎన్నటికీ మరువ లేనిదని మేడిపల్లి ఎస్ హెచ్ ఓ గోవింద్ రెడ్డి అన్నారు.ఈ మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవగాహణ కోసం పోలీసులు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 100మంది విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ.. మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ..... పోలీస్ స్టేషన్లో పోలీసుల పని విధానం ఎలా ఉంటుందో విద్యార్థులకు వివరించారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాదితులు వెంటనే 1980 నెంబర్‌కు వెంనే కాల్ చేయాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జనరిగే నేరాలుపై అప్రమత్తంగా ఉండి వెంటనే షీటీంమ్స్ పోలీసులకు




సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా విధ్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లై అవగాహణ కల్పించారు.డ్రగ్స్, మత్తు పానీయాలను అలవాటు చేసుకోవద్దని హెచ్చరించారు. అట్టి వ్యక్తులపై చట్టప్రకారం శిక్షలు కఠినంగా ఉంటాయని అందుకే యువత తమ బంగారు భవిశ్యత్తును మత్తుతో చిత్తు చేసుకోవద్దని హెచ్చరించారు. అదేవిధంగా బాల్యవిహాలు, ట్రాఫి రూల్స్‌పై అవగాహణ కల్పించారు. డైల్ 100 యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మెలగాలని తము ఎంచుకున్న లక్ష్యసాధనలో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్స్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ తదితరులు పాల్గోన్నారు.



## స్పీకర్‌ను కలిసిన బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21):తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను సోమవారం బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట బిసి కమీషన్ మెంబర్ సురేందర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్‌లు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ఃసీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం వంటిదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని తన నివాసంలో కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చాకల్ పల్లి తండాకు చెందిన విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఎమ్మెల్యే దృషికి తీసుకురావడంతో విజయలక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 75వేల రూపాయలు మరియు చెల్లాపూర్ గ్రామ పంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతున్న మరొకరికి 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో పేలిన ఫ్రిజ్...

● ఇంట్లోని సరుకులన్నీ దగ్ధం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో చెంచు చెన్నయ్య ఇంట్లో నిత్యావసర సరుకులు, కూరగాయలు, వంట సదుపాయాలు కుళ్ళిపోకుండా పెట్టుకోవడానికి గత నెల రోజుల క్రితం కొత్త ఫ్రిజ్ కొనుగోలు చేశాడు.సోమవారం చెన్నయ్య కుటుంబ సభ్యులతో పంట పొలానికి వెళ్లగా అతని ఇంట్లో నుండి ఒక్కసారిగా బగ్గుమని మంటలు చెలరేగాయి. చుట్టూ ముట్టు ఉన్న వారు చెన్నయ్య ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో ఫ్రిజ్ నుండి మంటలు చెలరేగి కొద్దీ కొద్దిగా ఇంటికి నిప్పు అంటుకుందని తెలిపారు. చాకల్ పల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ...చెన్నయ్య కుటుంబ సభ్యులు కూలి పనులు చేసి జీవనం కొనసాగించేవారు ఇప్పుడు అప్పులు చేసి గత నెల రోజుల క్రిందనే కొత్త ఫ్రిజ్ కొనుగోలు చేసి ఇప్పుడు ఫ్రిజ్ పెలడంతో ఇంట్లో వస్తువులు, రూ.30 వేలు, బియ్యం,జొన్నలు,ఇతర ముడి సరుకులు, ఇల్లు కూడా పాడైపోయినాయి కాబట్టి షాపు యాజమాన్యం, అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.



ఇంట్లో కాలిన వస్తువులు

# నిరుపేదల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు,మేజర్‌న్యూస్ (అక్టోబర్ 21): తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ మనగల్లు పట్టణంలోని రైతువేదిక భవనంలో సోమవారం తహసీల్దార్ లలిత ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై వివిధ గ్రామాలకు చెందన 22మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున ఒక్కొక్కరికి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతు ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వెస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, దుడ్డు కృష్ణ యాదవ్, నాయకులు జగన్, విజయ్, ఖాదర్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 21): శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ లో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... ప్రజలందరికీ బీరప్ప స్వామి ఆలయం మరియు విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది ప్రతి 5 –10 సంవత్సరాలకు ఒకసారి జాతర వంటి వేడుక కురుమ సమాజంలో ఇదే అతిపెద్ద పండుగగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి, ముత్యాల కృష్ణ, పుట్టగొళ్ల సంతోష్ కుమార్, యాదయ్య, గౌర సాయికుమార్, మహిళా నాయకురాళ్లు బోయపల్లి దీపిక , పెద్దబావి శోభా,లిక్కీ మమత,ముత్యాల లలిత,జెనిగా భారతమ్మ, కురువ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం, రాష్ట్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 21): ప్రజాసమస్యల పరిష్కారానికి, తెలంగాణ సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, బడ్జెట్‌లో ఆయా పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ ముంతాజ్‌బేగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వినియోగించుకోవాలని కోరారు. ఇటీవల వివాహాలు చేసిన పెద తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం చేయుతనిస్తుందన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల రూపాయల లోపు ఆరోగ్యశ్రీ, రైతులకు 2లక్షల రూపాయల లోపు పంట రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కసిరెడ్డి ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రభుత్వ ప్రజ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో కొందరు బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రజలను అసత్య ప్రచారాలతో రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాజకీయాలలో ఒక స్థాయిలో ఉండి కూడ ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్ నాయకులను విమర్శించడానికి ఎమ్మెల్యేను కాలేదని, కల్వకుర్తి అభివృద్దే లక్ష్యంగా పనిచేసేందుకు తనను నియోజకవర్గప్రజలందరూ ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్ బేగం, టిపిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బీచ్య నాయక్, వెంకటేష్, గూడూరు భాస్కర్ రెడ్డి, హన్మ నాయక్, రామకృష్ణ, పోతుగంటి అశోక్, అద్దాల రాములు, మలే మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, బిక్షపతి, శంకర్, కృష్ణ, గుర్క పర్వతాల్ యాదవ్, లక్పతి నాయక్, శేఖర్, మంకీ శ్రీను,క్యామ రాజేష్, శబ్బుద్దిన్, నరేష్ నాయక్, శ్రీకాంత్, జగన్, పురుషోత్తం, రాజు, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, సేవ్య, శ్రీను, పత్యా, వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.


# గీత కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ

## మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 21):మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ్ పథకం ద్వారా మంజూరైన సేఫ్టీ కిట్స్ లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గౌడ సంఘం సోదరులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన జల్పల్లి నరేందర్



శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) : లో జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషోర్ మాక్వానను తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ కలిసి పుష్పం అందచేశారు. గత అప్పుటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాకు జరిగిన ధాడి మరియు ఎమ్మెల్యే మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వివరించడ వివరించారు. ఈ కార్యక్ర మంలో మాజి మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ మెంబర్ శ్రీ విజయ్ కుమార్ ఫాల్గోనారు.

# పాలస్తీనపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు ఆదాని సంస్థ తయారు చేసే డ్రోన్‌ల సరఫరాను వెంటనే నిలిపివేయాలి




మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబరు 21):పాలస్తీనపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు ఆదాని సంస్థ తయారు చేసే డ్రోన్ ల సరఫరా ను వెంటనే నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పహాడిషరీఫ్ లో ఉన్న ఆదాని పరిశ్రమ ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ గారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీని మీద జరుపుతున్నటువంటి దాడిలో నేటికీ 42 వేలకు పైగా ఆదేశ ప్రజలు మరణించారని శాంతియుత చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాల్సిన సమస్యను అమెరికా జోక్యంతో సమస్యను మరింత పెంచి సామ్రాజ్యవాద దురాహంకారంతో జరుగుతున్న దాడిలో భారత ప్రభుత్వం క్షిపణులు సరఫరాకు అనుమతించి ఈశ్రయెల్ దేశానికి ఉపయోగపడుతుంది దీని వల్ల భారత ప్రతిష్ట దెబ్బతింటుందని తక్షణమే డ్రోన్ల సరఫరా నిలిపివేయాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పాలస్థిన లో వేలమంది మరణించగా లక్షలాదిమంది గాయపడ్డారని చిన్న పిల్లల సైతం మరణించారని నివసించడానికి స్థలం లేక నిరాశ్రయులై దీన బ్రతుకులు గడుపుతున్నారని అన్నారు దేశవ్యాప్తంగా ఈ యుద్ధాన్ని ఆపాలని నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు కానీ ఈ పోరాటంలో రాహుల్ గాంధీ. కాంగ్రెస్ పార్టీ రాకపోవడం విడ్డూరమన్నారు ప్రపంచశాంతికి విఘాతం కలిగించే చర్యల్లో స్పందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మధుసూదన్ రెడ్డి జగదీష్ కవిత సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అలువాల రవికుమార్ ఏర్పుల నరసింహ పి అంజయ్య శ్యాంసుందర్ డి కిషన్ సిపిఎం నాయకులు ఏ శేఖర్ కానుగుల వెంకటయ్య స్వప్న సుమలత ఎల్లేష్ మాధవరెడ్డి తులసి గారి నరసింహ పెంటయ్య జనపల్లి జంగయ్య దేవేందర్ విజయ్ కుమార్ స్వామి కురుమయ్య ప్రకాష్ శరత్ శంకర్ ప్రణయ్ రావుల జంగయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి..

- పోలీసు అమరుల సేవలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- దేశ అభివృద్ధిలో శాంతి భద్రతలు చాలా ముఖ్యం
- జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి
- ఎస్పీ ఫరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలు


పోలీస్ అమరవీరుల స్థూపాం వద్ద సెల్యూట్ చేస్తున్న కలెక్టర్,ఎస్పీ,తదితరులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 21)ఃపోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని,వారి సేవలను గుర్తించుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో స్మ్రితి పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ కె.నారాయణ రెడ్డితో కలిసి పోలీస్ అమరవీరుల స్థూపాం దగ్గర పూల బోకే పెట్టి నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ ఆవరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 రోజున పోలీస్ సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పండుగల పూట కూడా విధినిర్వహణలలో పాల్గొంటారని అన్నారు.పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, తమ ప్రశాంతతను కోల్పోయి కూడా సేవలందిస్తున్నందుకు గర్వించాలన్నారు.దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నపుడే ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉంటారన్నారు. దేశ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పోలీసు శాఖ మంచి సేవలు అందిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం జరుగుతుందని అన్నారు.పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, వారి కుటుంబలకు ప్రగడ సానుభూతి తెలిపారు.అనంతనం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ..... 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు విరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేస్తూ, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం జరపడం జరుగుతుందన్నారు.ఈ సంధర్భంగా జిల్లాలో పది రోజుల పాటుగా పోలీస్ స్టేషన్‌లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు, విధ్యార్ధులు,ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.దేశ ఆంతర్గత భద్రతలో ఇప్పటికే ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి శాంతి భద్రతలను కాపాడటం జరిగిందన్నారు. దేశంలో ప్రజల సంరక్షణ కొరకు 01.09.2023 నుండి 31.08.2024 మధ్య కాలంలో 214 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. ఎంతో మంది పోలీస్ అధికారులు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు. మనదేశంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామన్నారు. ఇందుకు దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని,దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి పేర్లను గుర్తుచేసుకొని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి, వారి ఆత్మశాంతికి ,అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,అదనపు కలెక్టర్ సుధీర్, వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా అదనపు ఎస్పీలు యు.రవీందర్ రెడ్డి, మురళీధర్ ,జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పోలీస్ అమరవీరుల స్థూపాం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.


పోలీస్ అమరవీరుల స్థూపాం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ కె.నారాయణ రెడ్డి.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ఫిర్యాదులను స్వీకరించిన మేయర్ అమర్ సింగ్, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం.

మేడిపల్లి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 21)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి పిర్యాదులు, వినతి పత్రాలను నగర మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అధికారుల తో కలిసి పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 ధరఖాస్తులు అందాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్రజావాణిలో ప్రజలనుండి వచ్చే ఆర్జీలను వినతులను సత్వరమే పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని మేయర్ అమర్ సింగ్. డిప్యూటి మేయర్ కుర్ర శవకుమార్ గౌడ్ అదికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ జి.సాయినాథ్ గౌడ్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి సుకన్య తదితరులు పాల్గొన్నారని మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ధారూర్ నూతన సీఐ సి.రాఘురాములు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః ధారూర్ సర్కిల్ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సి.రాఘు రాములు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అంద జేశారు.


ఎస్పీకి బొకే అందజేస్తున్న సీఐ.

## కొడంగల్ నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం


మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న పట్నం అంబయ్యగౌడ్

# మార్కెట్ కమిటీ రైతులకు అండగా నిలవాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 21): కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పట్నం అంబయ్యగౌడ్‌తో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్‌లు ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, కార్యదర్శి చంద్రశేఖర్ లు చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌గా ఆకారం వేణు, డైరెక్టర్‌లుగా నర్సిములు, సేవ్యానాయక్, కోటం రాములు, ఆసిఫ్‌ఖాన్, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, బ్యాగరి చెన్నమ్మ, మల్లికార్జున్, అంజిలయ్య, భాస్కర్‌నాయక్, మల్లేశ్‌కుమార్, మహేశ్ కుమార్‌లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్‌లు కటకం శివకుమార్‌గుప్త, జయకృష్ణ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్నం అంబయ్యగౌడ్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పంట కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కల్పన కోసం, మార్కెట్ కమిటీ ఆదాయ పెంపునకు డైరెక్టర్‌లు, రైతుల సహకారంతో కృషి చేస్తానన్నారు.

మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీామ్, సీనియర్ నాయకులు సంజీవ్‌రెడ్డి, ఎస్.సోమశేఖర్, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అంజద్, బాల్‌రెడ్డి, టీ.సాయిలు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యా నాయక్, బొంరాస్‌పేట్, దుద్యాల, దౌల్తాబాద్ మండలాల అధ్యక్షులు నర్సిములు గౌడ్, ఆవుటి శేఖర్, వెంకట్రావ్, నాయకులు వెంకట్రాములుగౌడ్, నర్సిములునాయుడు, వెంకటయ్య, అశ్వాఖ్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న కొడంగల్ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు

# దూరమైన బంధువులకు, బంధుత్వాన్ని నేర్పే సినిమా మా లగ్గం

## ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి, దర్శకుడు రమేష్ చెప్పాల




శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 21) ప్రస్తుత కాలంలో మనుషులలో ప్రేమ మరియు ఆప్యాయతలు తగ్గిపోతుండడంతో, బంధువుల మధ్య దూరాలు పెరిగి సంస్కృతి, సంప్రదాయాలు మర్చిపోతున్నామని, మా లగ్గం సినిమా ద్వారా ప్రేక్షకుల్ని కూడా బంధువులుగా మార్చే రీతిలో లగ్గం సినిమా ఉంటుందని ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి, దర్శకుడు రమేష్ చెప్పాల అన్నారు. ప్రతి మనిషి జీవితంలో పుట్టుక, పెళ్లి, మరణం మూడు ప్రధాన ఘట్టాలుగా ఉంటాయని, పెళ్లి కుదిరిచ్చేటప్పుడు ఇరు వైపు కుటుంబాలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో లగ్గం సినిమాలో ప్రేక్షకులు చూడబోతున్నారని వారు అన్నారు. లగ్గం సినిమా తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు పెళ్లిలలో ఎలా ఉంటాయో, ప్రేక్షకులకు కళ్ళకు కట్టినట్టుగా ఉంటుందని తెలిపారు. జీవితంలో ఎంతో విలువైన పెళ్లి విషయంలో ఏలా జాగ్రత్తలు తీసుకోవాలో లగ్గం సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరు ఆలోచిస్తారని అన్నారు. ఈ మధ్యకాలంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు బిజీగ ఉండి తల్లిదండ్రుల గురించి మరియు బంధువుల గురించి మర్చిపోతున్నారని, మా లగ్గం సినిమా చూసిన తర్వాత బంధువులలో ఎలా ప్రేమ, ఆప్యాయతలు ఉంటాయో అందరూ చూస్తారని వారు అన్నారు. ప్రతి పిల్లల తల్లిదండ్రులు, ఆడపిల్లలు, రైతులు ప్రతి ఒక్కరు ఈ సినిమా ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకుంటారని వారు తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో లగ్గం అనే పదానికి ప్రత్యేక స్థానం ఉంటుందని వారు అన్నారు. ప్రస్తుత సమాజంలో తన వంతుగా కొంతైనా మనుషులలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రముఖ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మొట్టమొదటిసారిగా సుభిషి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ కింద తన మొట్టమొదటి సినిమా లగ్గం ను ఎంతో బాగా తీశారని సినిమా ప్రివ్యూ ని చూసిన ప్రతి ఒక్కరు అన్నారు. ఈ సినిమా తెలంగాణ యాస భాషతో, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సినిమా తిలకించే ప్రతి ఒక్కరికి చూపిస్తుందని, ఈ సినిమా సినీ రంగంలోనే రికార్డు బద్దలు కొడుతుందని ప్రివ్యూని తిలకించిన ప్రతి ఒక్కరు అన్నారు. ఇప్పటి కాలంలో ఇలాంటి సినిమాలు తీయడంతో ప్రజలలో బంధాలు పెరుగుతాయని, పెళ్లిళ్లు చేసుకొని ఉద్యోగాల పేరిట తల్లిదండ్రులకు దూరమవుతున్న ప్రతి ఒక్కరికి ఈ సినిమా ద్వారా ప్రేమ అనురాగాలు, మరియు ఆప్యాయతలు ఎలా ఉంటాయో తెలుస్తాయని అన్నారు. ఈ సినిమాలో సాయిరోణక్,ప్రజ్ఞ జంటగా బావ, మరదలుగా చాలా బాగా నటించారని, మణిశర్మ, చరణ్ అర్జున్ మంచి సంగీతాన్ని అందించారని వారు తెలిపారు. ఈనెల 25వ తేదీన విడుదలయ్యే లగ్గం సినిమాను ప్రతి తల్లిదండ్రులు, రైతులు, ఆడపిల్లలు తప్పకుండా చూడాలని వారు అన్నారు. తెలంగాణ లగ్గం మరియు సంస్కృతి, సాంప్రదాయాలు ఈ లగ్గం సినిమా ద్వారా అందరూ నేర్చుకుని, ఈ సినిమాను అందరూ ఆదరించాలని నిర్మాత వేణుగోపాల్ రెడ్డి, దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు. దర్శకుడు రమేష్ చెప్పాల ప్రస్తుత కాలంలో జరిగే పెళ్లిలను, సంస్కృతి సాంప్రదాయాలను ఆలోచించి ప్రతి ఒక్కరికి లగ్గం మరియు సంస్కృతి సంప్రదాయాలు ఎలా ఉంటాయో తెలిసే విధంగా ఈ సినిమా రూపొందించడం, గతంలో పెళ్లి పుస్తకం కంటే ఎక్కువగా ఈ సినిమా ఉండబోతుందని నిర్మాత వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి

## పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 21): ప్రతి బూతులో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో గెలుస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు అభియాన్ కేశంపేట్ మండలం పాపిరెడ్డి గూడ, ఇప్పలపల్లి, దత్తాయి పల్లి, వేముల్ నర్వ ,చింతకుంటపల్లి గ్రామాలలో మహా సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు రఘురాం గౌడ్, కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి బూతులో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. అందులో భాగంగానే షాద్ నగర్ నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది వ్యక్తిగతంగా 100 సభ్యత్వం చేసిన వారికే పార్టీ లో పదవులు వస్తాయి,స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చే విషయాన్ని కార్యకర్తలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ గౌడ్, పర్వతాలు, పద్మ కృష్ణయ్య, జ్ఞానేశ్, రొయ్యల శేఖర్, వినయ్ కుమార్, విగ్నేష్, బిక్షపతి, శివకుమార్, పారేశ్ ,గురుప్రసాద్, పోచమోని నవీన్, అనేమోని భిక్షపతి,వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడీల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు




శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) : తెలంగాణ రాష్ట్రంలో ఐసీడి ఎస్లో సుమారు 3,500 మినీ అంగ న్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇటీవల, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేసిన మొదటి సంతకం ద్వారా, మినీ అంగన్వాడీ కేంద్రాలను ఒకేసారి అప్గ్రేడ్ చేసి, జనవరి 2024 నాటికి వేతనాలను రూ. 7,800 నుండి రూ. 13,650 కు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క వేతన పెంపు నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పదోన్నతి ఇవ్వబడుతున్నా, గత 5 నెలలుగా మినీ అంగన్వాడీ వేతనాలు అందించబడలేదని ఆయన ఆరోపించారు. అతను అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు అందించే పప్పు, చింతపండు, నూనె, గుడ్లు నాణ్యత లేకుండా సరఫరా చేస్తున్నాయని, ఈ సమస్యలు త్వరితగతిలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ టీచర్లు మరియు హెల్పర్లకు కూడా పెండింగ్ లేకుండా బెనిఫిట్స్ ఇవ్వాలని పానుగంటి పర్వతాలు అభ్యర్థించారు.

# బీరప్ప స్వామి ఘనంగా కళ్యాణ మహోత్సవం

## బీరప్ప స్వామి కామరాతి దేవి విగ్రహ ప్రతిష్టాపన



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 21):బడంగ్పేట్ కార్పొరేషన్లో శ్రీశ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కురువ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహ రెడ్డి, బీరప్ప కళ్యాణ మహోత్సవం కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన అతిథులను కురువ సంఘ సభ్యులు విచ్చేసిన అతిధులకు శాలువాతో సత్కరించి షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గౌర శ్రీనివాస్, ఎర్ర జైహింద్, గట్టు బాలకృష్ణ, విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, పెద్దబావి సమరసింహ రెడ్డి, బాలింగని జంగయ్య, ఆనంద్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, పెద్దబావి బాబు, సుభాన్ యాదవ్, విజయ్, బంగారి అశోక్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# గిరిజన సమ్మేళనం విజయవంతం చేయండి



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 21) : ప్రజా ఉద్యమాల సారథి గుగులోత్ దర్మా ప్రథమ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో నవంబరు 5, 6 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని వియవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గూగులోత్ దర్మా చేసిన సేవలకు గుర్తింపు ఉందని పేర్కొన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించాలని డిమాండ్తో పాటు ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. పేద గిరిజనులపై రోజురోజుకు దాడులు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలకు నాంది పలకాలని, ఖమ్మంలో నిర్వహించబోమే సమ్మేళనానికి పెద్ద ఎత్తున గిరిజనులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ఆదిలా శివరాజ్ ఆత్మకు శాంతి కలగాలి మహేష్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21):మామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆదిలా కమలమ్మ భర్త శివరాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మామిడిపల్లి బిఆర్ఎస్ నాయకులు ఆదిలా మహేష్ ఆ భగవంతుని వేడుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో కుసుమమాధురి



ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్ 21): మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆమనగలు ఎంఈఓ పాండుతో కలిసి ఎంపిడిఓ కుసుమమాధురి తనిఖీ చేశారు. ఈ మేరకు ఆకుతోటపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆమె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మేటివ్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 51 మంది విద్యార్థులకు గాను 48 విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని ఎంపీడీవో తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటిని ప్రజలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను పైపులైన్లను క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ పాండు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# మాటలు చెప్పే ఎమ్మెల్యే కాదు.. మనోహర్ రెడ్డి... చెప్పింది చేసే ఎమ్మెల్యే

- తాండూరు మండలానికి రూ.16.30 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే
- డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 21):మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపించే సత్తా ఉన్న మా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అని డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ నివాసంలో తాండూరు మండల పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని పలు రోడ్ల నిర్మాణానికి నిధుల వరద కురిపించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తాండూరు మండలానికి 16.30 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు జీవోలు తీసుకువచ్చిన ఘనత మా ఎమ్మెల్యేకే దక్కిందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు సృష్టించి పాలాభిషేకాలు చేసుకున్న లీడర్ కాదని వారికి తగిన గుణపాఠం అని పేర్కొన్నారు.సీఆర్ఆర్ ద్వారా మండలానికి 16.30 కోట్ల రూపాయలు మంజూరు అందులోని వివిధ గ్రామాలకు సిఆర్ఆర్ గ్రాంట్ ద్వారా మండలానికి సంబంధించిన 10 పనులకు (రహదారులకు ) 16.30 కోట్లు మంజూరు చేయగా వివిధ గ్రామాలకు మంజూరు చేసిన నిధులు ఈ విధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.కోటబాష్పల్లి – మల్కాపూర్ 1.70 కిలోమీటర్లకు రూపాయలు , 130 లక్షలు, గౌతాపూర్ – చెన్గెస్పూర్ 2.60 కిలోమిటర్లకు రూపాయలు , 200 లక్షలు,గౌతాపూర్ – గోపన్ పల్లి 0.60 మిటర్లకు రూపాయలు 50 లక్షలు,పాత తాండూర్ – నారాయణపూర్ 5.10 కిలోమిటర్ రూపాయలు 360 లక్షలు ఓగిపూర్ – ధర్మశాల కర్ణాటక 2.20 కిలోమీటర్‌కు రూపాయలు 150 లక్షలు వీరారెడ్డి పల్లి – బేల్కటూరు 2.70 కిలోమిటర్కు రూపాయలు 175 లక్షలు మిట్టబాష్పల్లి – బేల్కటూరు 1.60 కిలోమిటర్‌కు రూపాయలు 115 లక్షలు సిరిగిరిపేట్ – సంకిరెడ్డి పల్లి 1.6 కిలోమిటర్ కు రూపాయలు , 125 లక్షలు,సిరిగిరిపేట్ – అల్లాపూర్ 2.40 కిలోమిటర్ కు రూపాయలు 215 లక్షలు,చనీద్రవంచ – చిట్టిగనపూర్ 1.60 కిలోమిటర్ కు రూపాయలు 110 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మేజర్ గ్రామపంచాయతీ అయిన కరణ్ కోట్ నుండి బషీరాబాద్ మండల్ హెడ్ క్వార్టర్స్ అనుసంధానం చేస్తూ వే సే రోడ్ కు 30 కోట్లు రూపాయలు మంజూరు అయ్యాయని,త్వరలో టెండర్లు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభోత్సవం చేయిస్తామని పేర్కొన్నారు.రానున్న రెండేళ్లలో మండలం నుంచి ప్రతి పల్లెకు అనుసంధానం చేస్తూ రోడ్లు ఏర్పాటు చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంమని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతం అయిన సంగెం కలాన్‌లో ఆరోగ్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) కు 20 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.దీని ద్వారా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు.తాండూరు మండలంలో నాపరాతి, సిమెంట్ కర్మాగారాలు ఎక్కువ మొత్తంలో ఉన్నాయని, ఇందులో పని చేసే కార్మికుల సౌలభ్యం కోసం ఈసీఐ హాస్పిటల్ పనికొస్తుందని పేర్కొన్నారు.త్వరలో ప్రారంభం అవుతుందని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.అభివృద్ధి కూడా అదే మాదిరిగా అన్ని రంగాల్లో చేసి చూపెడతమని తెలిపారు.నియోజకవర్గంలో పైరవీలు బంద్ అయినవి, ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. రాజకీయ నిరుద్యోగులగా మిగిలిన కొంత మంది లేని పోని ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్ జర్నప్ప,ఘని కార్మిక సంఘం చైర్మన్ పండరి, సాయిలు, హరీశ్వర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ ,నారయణ రెడ్డి , నర్సింహారెడ్డి, యువ నాయకులు అనీల్ ,రాం రెడ్డి,శాంతు,తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యను కలిసిన రాజ్ కుమార్ కందుకూరి

- అన్ని వర్గాల అభిప్రాయ సేకరణతో త్వరలో బీసీ రాజకీయ పార్టీ
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య


ఆర్ కృష్ణయ్యను కలిసిన రాజ్ కుమార్

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః హైదరబాద్ లోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యని తాండూర్ బీసీ సంఘం నాయకులు కందుకూరి రాజ్ కుమార్ సయ్యద్ షకుర్ గడ్డం వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతు రాబోయే రోజులలో బీసీ కులాలకు చెందిన అన్ని వర్గాలతో చర్చించి బిసి రాజకీయ పార్టీని స్థాపించడానికి కృషి చేస్తాం అని తెలిపారు. తాండూర్ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని బీసీలను బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు ఆర్ కృష్ణయ్య ఎంపీ పదవీకాలం నాలుగు సంవత్సరాలు ఉన్నప్పటికీ జాతీయస్థాయిలో బీసీల ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి తన పదవిని తృణప్రాయంగా వదిలేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బిసి సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ బిసి రాష్ట్ర నాయకులు సయ్యద్ షకుర్ బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేశ్ రామకృష్ణ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 33 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 21)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేస్, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ అర్ధ సుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు రాజీవ్ గృహకల్పలో సీసీ రోడ్డు, యుజిడి పైప్ లైన్, ట్రాన్స్ఫార్మర్ పనులకు శంకుస్థాపన అలాగే 10వ వార్డు అంతగిరిపల్లిలో, 28 వార్డు పాత గంజి, 17వ వార్డు రాజీవ్ నగర్ కాలనీ కాలనీలలో సీసీ రోడ్డు, యుజిడి పైప్ లైన్, ట్రాన్స్ఫార్మర్ లాంటి వివిధ పనులకు దాదాపు రూ.33 లక్షల ఎమ్మెల్యే నిధులు అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులకు చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, దేవి రెడ్యానాయక్, నాయకులు మోముల రాజ్ కుమార్, రెడ్యానాయక్, అసిబ్, శ్రీనివాస్ ముదిరాజ్, సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ ఇర్ఫాన్, కాంట్రాక్టర్లు యూనిస్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 21): కొడంగల్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవంలో బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో తుంకిమెట్ల గ్రామానికి చెందిన బండ మల్లేశం, బొంరాస్‌పేట్‌కు చెందిన బ్యాగరి చెన్నమ్మ, మహంతీపూర్‌కు చెందిన అంజిలయ్య, మదన్‌పల్లి తండాకు చెందిన భాస్కర్, కుదురుమళ్లకు చెందిన వెంకట్‌రెడ్డి డైరెక్టర్‌లుగా, దుద్యాల, కుదురుమళ్ల గ్రామాలకు చెందిన చెందిన ఆకారం వేణు వైస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజిల్‌రెడిడ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడఏ, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, నాయకులు మల్లికార్జున్, డాక్యానాయక్, గోవర్దన్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఘుపతి, యాదవరెడ్డి, మాధవరావు, సాయిలుగౌడ్, మెరుగు వెంకటయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బ్యాగరి రాములు, పట్టణ అధ్యక్షుడు రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# శ్రీశ్రీరామాంజనేయస్వామి ఆలయ నిధుల దుర్వినియోగం

- ఆలయ కమిటీ ముసుగులో ప్రభుత్వ ఉద్యోగి చేతివాటం
- దేవాలయానికి సంబంధించిన లావాదేవిలు స్వంత ఖాతాలోకే..
- ఆలయం మూసివేసి భక్తులకు ఇబ్బందులు....
- ప్రశ్నించిన కాలనీ కమిటీ,ధర్మకర్తలపై దురుసు ప్రవర్తన...
- మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫీర్యాదు చేసిన ధర్మకర్త పోన్నం తరుణ్ గౌడ్,కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్


SAI MARUTHI NAGAR
SOCIAL WELFARE ASSOCIATION
Sai Maruthi Nagar, Boduppal, Medchal-Malkajgiri Dist. - 500 092. (T.S.)
Honourable President Sri. Late P. MURALI GOUD | President B.RAMBABU GOUD Cell : 9160641516 | General Secretary E.CHANDRAMOULI Cell : 8008287890 | Treasurer R.MALLESH Cell : 7702004429
Vice President A. DURGA REDDY Cell : 9704556288 MD. PASHA Cell : 9848202492 D. SATHISH Cell : 9010263062 L. SOMAIAH Cell : 9347689073
Joint Secretary N.SHYAM SUNDER Cell : 9885333584 G.NARSI REDDY Cell : 9347285585 V.SANTHOSH REDDY Cell : 8555931551 CH. MADHU GOUD Cell : 9949933011 U. RAVI YADAV Cell : 9848231347
Organiser Secretary K. AJAY Cell : 8919915552 A. RAJESHWAR REDDY Cell : 9959019295 E.SRINIVAS GOUD Cell : 7013200661 A. RAVINDER Cell : 9553979993 P. NARESH Cell : 9177994319
Advisor Smt T. JAGADAMBA G. MALLESH J.RAMREDDY
Women Representative Smt V. JAYAPRADA Smt N. SHARADA Smt D. ESHWARI
Date : 21/10/2024
To,
SHO,
Medipally – Boduppal.
Medchal Malkajgiri Dist.
H.No: 9-152, Occupation : Govt Employe.
B. Ravikumar – Private Employe
V. Ramesh – Private Employe.
P.T.O

మేడిపల్లి,మేజర్‌న్యూస్(అక్టోబర్21)ః ఆలయ కమిటీ ముసుగులో ప్రభుత్వ ఉద్యోగి దేవాలయ నిధుల దుర్వినియోగం జరిగిందని శ్రీశ్రీరామాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త పోన్నం తరుణ్ గౌడ్, సాయి మారుతి నగర్ కాలనీ కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ ఆరోపించారు.సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి మారుతి నగర్ కాలనీలోని శ్రీ శ్రీ సీతారామాంజనే య స్వామి దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ దేవాలయ నిధులు దుర్వినియోగం చేశారాని కాలనీ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ కాలనీ వాసులతో కలిసి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సంధర్భంగా విలేకర్లతో పొన్నం తరుణ్ గౌడ్ మాట్లాడుతూ.... కాలనీలోని శ్రీశ్రీరామాంజనేయ స్వామి ఆలయ కమిటీ



అధ్యక్షుడు తన ఇష్టానుసారంగా కాలనీ కమిటీకి ఎలాంటి సమాచారం లేకుండా ఆలయ పూజారులను మారుస్తూ నేడు ఆలయంలో పూజలు జరుగకుండా పూర్తిగా తాళం వేశాడని, అతని వైఖరి పై హిందూవాదులుగా ఖండిస్తూ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.పోలీసులు ఫోన్ చేయగా వెంటనే తీస్తున్నామని చెప్పి ఇప్పటికీ తాళాలు తీయకపోవడం శోచనియమని అన్నారు.ఆలయ నిర్మాణం లో పొన్నం మురళిగౌడ్ అన్నివిధాలుగా చేయుతనిస్తూ తమ సొంత భూమిని ఆలయ నిర్మాణానికి ఇచ్చామని పొన్నం తరుణ్ గౌడ్ తెలిపారు. ఆలయ ధర్మకర్తగా తన వంతు గా లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తూ భగవంతుడికి సేవ చేస్తుంటే వచ్చిన నిధుల వివరాలు తెలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిధుల దుర్వినియోగం చేస్తున్నాడని వారు ఆరోపించారు.దీనిపై విశ్రాంత దేవాదాయ శాఖ అధికారితో ఆదాయ వ్యయాలపై విచారణ చేయిస్తే లక్షల రూపాయల నిధుల తప్పుడు లెక్కలు చూపించి తన స్వప్రయోజనాలకు వాడుకున్నాడని ఆరోపించారు.ఇప్పటికైనా దేవాలయ కమిటీ ఆలయ ఆదాయ ఖర్చులను చూపెట్టి ఆదాయ వ్యయాల లెక్కలు చూపెట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి...

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ● ప్రజావాణికి 114 దరఖాస్తులు



ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 21)ః ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కల్లెక్టరేట్‌లోని సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమాహారతిలతో కలిసి స్వీకరించారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,వివిధ శాఖాల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలి

● సుదర్శన్ రెడ్డి ● వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్వీప్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోద చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలని సూచించారు. కూడళ్లు, బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, వద్ద పోస్టర్లు, ప్యాంప్లెట్లు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అన్ని విద్యా సంస్థలలో, కాలేజీలలో ఓటరు నమోదు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ నమోదు కార్యక్రమాలలో గిరిజన ప్రాంతాలలో, ట్రైబల్ గ్రూపపులలో, ట్రాన్స్ జెండర్లు, వృద్దులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చెల్ మాల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, ఆర్డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు.

# ప్రజా వాణికి '55 ఫిర్యాదులు

● ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
● డిఆర్వో హరి ప్రియ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ... ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ అధికారులకు సూచించారు. సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (55) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, జిల్లా లా అధికారి చంద్రావతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ప్రజా సంక్షేమానికి పెద్ద పీట :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సోమవారం అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో న్యూ స్వాగత్ గ్రాండ్ హోటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులు చౌలపల్లి రమేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. యువత తాము ఎంచుకున్న రంగాల్లో రాణించి ఆర్థిక లబ్ది పొందాలని సూచించారు. మామిడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. బోదునంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ , అండర్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అల్వాల్ గ్రామం నుండి కొత్తపేట గ్రామాన్ని కలిపే లింకు రోడ్డు రిబిటి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సంగెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో రాష్టంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. పల్లెలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి సురేష్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ, కర్ణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య, హరీశ్వర్ రెడ్డి,సురేష్, గోవు శశివర్ధన్ రెడ్డి బాలాజీ, శ్రీనివాస్ గౌడ్,యస్. ఆంజనేయులు, లక్ష్మయ్య మనోహర్ గౌడ్ ,పర్వతాలు రాములు, వై.గిరి యాదవ్ కృష్ణయ్య గౌడ్, నాగేశ్వర్, కిషన్ నాయక్ నరసింహ, సంగెం ఇబ్రహీం పల్లాటి వెంకటేష్, వినయ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# చదువు లేకపోతే అంతా శూన్యం..!

● ఇంటర్ విద్య భవిష్యత్‌కు జంక్షన్ బాక్స్
● ఎమ్మెల్యే వీర్లపల్లి స్ఫూర్తి చాలా గొప్పది
● ఎమ్మెల్సీ ప్రొఫేసర్ కోదండరాం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 21) : నేటి సమాజంలో చదువు లేక పోతే అంతా శూన్యమేనని, ప్రతి మనిషి గౌరవంగా బతకాలంటే అద చదువుతోనే సాధ్యమని ఎమ్మెల్సీ ప్రొఫేసర్ కోదండరాం అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి ఆయన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భహిరంగ సమావేశంలో ప్రొఫేసర్ కోదండరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా తెలంగాణ అప్పుల పాలయ్యిందని, ప్రభుత్వ ఖజానా పూర్తిగా ఖాళీ చేసారన్నారు. నేటి సమాజంలో చదువు అంగడి సరుకుగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పేద విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో విద్యను అభ్యసిస్తారని వారికి అన్ని వసతులతో కూడిన భవనాన్ని సమకూర్చాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని అన్నారు. తాను చదువుకున్న కళాశాలకు తన వంతుగా ఏదో చేయాలన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయాన్ని ఆయన అభినందించారు. దాతల సహకారంతో అన్ని హంగులతో సుమారు 10 కోట్ల వ్యయంతో నూతన కళాశాల భవన నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. మా ఊరి బడి మా బడి అని అనుకొని నూతన భవన నిర్మాణానికి ముందుకు వస్తున్న వారి ఆశయం గొప్పద ని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య ఒక జంక్షన్ బాక్స్ వంటిదని ఆ సమయంలో పక్కదారి పట్టకుండా శ్రద్దతో చదివితే వారి భవిష్యత్ బంగారుమయమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవడం ద్వారా సమాజంలో వారికి మంచి గుర్తింపుతో పాటు సామాజిక మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ నాయకులు రాజకీయాలే కాకుండా సేవ కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్ఫూర్తి చాలా గొప్పదని ఆయన తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నేటి సమాజంలో నేను, నా కుటుంబం అని ఆలోచన చేయకుండా అందరికోసం ఆలోచన చేయడం గొప్ప లక్షణమని అందరికి అది సాధ్యం కాదన్నారు. ఎన్నో కష్టాలు పడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అబివృద్ధి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, బక్కని నర్సింహులు, బి. కిష్టయ్య, బీజేపి నాయకులు అందె బాబయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన కళాశాల భవనానికి ఎమ్మెల్యేతో కలసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

# సీఎం కప్ – 2024 టార్చ్ రిలే ర్యాలీ

- భారీ ఎత్తున పాల్గొన్న యువ క్రీడాకారులు
- ర్యాలీని ప్రారంభించిన స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి
- హాజరైన వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి
- 33 జిల్లాలు పూర్తి చేసుకున్న టార్చ్ రిలే ర్యాలీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 21)ః గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఛైర్మన్ శివ సేన రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని తూముకుంట ఎక్స్ రోడ్డు వద్ద మర్రి లక్ష్మణ్ రెడ్డి విద్యా సంస్థల అధినేత వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మన్ రెడ్డి తో కలిసి సీఎం కప్ –2024 టార్చ్ ని వెలిగించి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీకి పెద్ద సంఖ్యలో యువత హాజరై తూముకుంట ఎక్స్ రోడ్డు నుంచి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు.

**గ్రామీణ క్రీడా రంగం బలోపేతం:**

గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న సీఎం కప్ 2024 ని విస్తృత స్థాయిలో ప్రచారం చేసే ఆలోచనతో నిర్వహిస్తున్న టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ మూడో తేదీ హైదరాబాద్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమై 32 జిల్లాలు పూర్తి చేసుకుని ఆదివారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సిఎం కప్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ... పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామస్థాయిలోనే టాలెంట్ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎంకప్కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంత రాష్ట్రస్థాయిలో ఒలింపిక్స్లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రత్యేకప్రోత్సాహకాలను అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్లో పాల్గొన్న నిఖిత జరీన్, టీ– 20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ స్థాయిలో నియామకాలు చేశారన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్గా మారుతాయన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటాయన్నారు.

మర్రి లక్ష్మణ్ రెడ్డి విద్యాసంస్థల అధినేత వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం కప్–2024 గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాలో క్రీడలోప్రతి భావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడు తున్నాయని అన్నారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేస్తాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో మేడ్చల్ జిల్లాకు చెందిన క్రీడాకారులు సెలెక్ట్ అయి, అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్లో జరగబోయే క్రీడల్లో కూడా మేడ్చల్ జిల్లా ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జివి గోపాల్ రావు, సుమారు 450 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూపు 1 అభ్యర్థులకు అత్యంత కీలక సమయంలో అండగా వైఎస్ఆర్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్ 21)ః సోమవారం నుండి ప్రారంభం అయిన గ్రూప్ వన్ పరీక్షల కొరకు వివిధ ప్రాంతాల నుండి ఘట్కేసర్ కు తరలివచ్చిన అభ్యర్థులకు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించడం జరిగింది. సంవత్సరాల తరబడి అనునిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టి రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాల కొరకు సనద్ధమై 7 రోజుల పాటు సాగనున్న పరీక్షల సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఘట్కేసర్ చుట్టుపక్కల సెంటర్లకు పరీక్ష కొరకు వచ్చే అభ్యర్థులకు భోజనం, వసతి విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రశాంత వాతావరణంలో వారు పరీక్షలు రాసేలా ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి చదువులో కష్టం మీది మీకు కావాల్సిన అన్ని వసతులు కల్పించే బాధ్యత నాది అని ఆయన చేస్తున్న సహాయం పట్ల ముగ్ధులైన అభ్యర్థులు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వై ఎస్ రెడ్డి ట్రస్ట్ పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం...

- కొత్తగా మహిళ గ్రూపులను ఏర్పాటు చేయాలి
- మహిళ సమాఖ్య19వ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ విశ్వప్రసాద్.

తాండూర్ రూరల్,మేజర్న్యూస్(అక్టోబర్ 21)ఃమహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యమని ఎంపిడిఓ విశ్వ ప్రసాద్ తెలిపారు.సోమవారం మండల మహిళ సమాఖ్య 19వ సర్వ సభ్య సమావేశం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక అధ్యక్షతనలో నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సర్వసభ్య సమావేశానికి అన్ని గ్రామ సంఘాల నుండి అధ్యక్ష,కార్యధర్శులు హజరయ్యారు.సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.తర్వాత సమావేశములో 2023/24, ఆర్థిక సంవత్సరములో సమాఖ్య నిర్వహించిన కార్యక్రమాలను సమిక్షించుకుని ఒక్కో గ్రామసంఘం అధ్యక్ష,కార్యధర్శులు వారు గ్రామంలో నిర్వహిస్తున కార్యక్రమాలు వివరించి వారి వారి విజయగాథలను తెలియజేశారు.ఆ తర్వాత మండల సమాఖ్య 2023/24, ఆర్థిక సంవత్సర వార్షిక నివేధికను సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.....సమాఖ్య టర్నోవర్లో 99 లక్షల19 వేల 983 రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరములో కొనసాగుతుండగా 10 లక్షల పదివేల రూపాయలు 782 లాభంలో సమాఖ్య నడుస్తున్నది తెలిపారు.సమాఖ్య ద్వారా అందిస్తున్న సేవలు గ్రామసంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరము ఇచ్చిన( 5 లక్షల రూపాయలు సిఆర్పిల ద్వారా అప్పులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రైతులకు మార్కెట్ ధర కంటే 10% తక్కువ ధరకు (అద్దెకు) ట్రాక్టర్,కల్టివేటర్, రూటవేటర్ హర్వెస్టర్, తదితర వ్యవసాయ పరికరాలు రైతులు అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం రైతు పొలం వద్దనే ఎలాంటి చార్జీలు లేకుండా కంది,ఉల్లి,మొక్కజొన్న,పంటలను కొనుగోలు చేసి దాళారీ భారిన పడకుండ చూడటం లాంటి సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామసంఘాలు, చిన్న సంఘాల బలోపేతానికి కృషి చేయడం చేసే బాధ్యత సీసీలదేనని పేర్కొన్నారు.విఓఎలకు శిక్షణలు,విఓ లు ప్రతి మూడు నెలలకొకసారి అంతర్గత ఆడిట్ నిర్వహించడం అలపర్చుకోవాలని సూచించారు.సంఘాల్లో లేని సభ్యులను కొత్త సంఘాల్లో చేర్చుడం సమాఖ్య రికవరి ని 90% నికి తీసుకు రావడం అన్ని పెండింగ్ కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థిక క్రమశిక్షణను సాదించారు అయితే సామాజిక సాంఘీక కార్యక్రమాల్లో పాల్గొని మార్పు తీసుకు రావాల్సి ఉందని, ప్రభుత్వం అప్పజెప్తున్న అన్ని కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విజయవంతం చేస్తు ప్రభుత్వం మహిళా సంఘాల పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామలమ్మ,కోశాధికారి వెంకటలక్ష్మి గ్రామసంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, ఏపీఎం ఆనంద్, డి పి ఎం శేఖర్,సీసీలు ప్రభు,సంధ్య, శంకర్,అరవింద్,మాణిక్ రెడ్డి,అనసూయ,వెంకటయ్య,కవిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగడిలో మీ సేవా పారంభం

- ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి



సుధాకర్ రెడ్డిని సన్మానిస్తున్న మీసేవా నిర్వహకుడు శేఖర్

వికారాబాద్, మేజర్న్యూస్ (అక్టోబర్ 21)ః వికారాబాద్ మున్సిపల్లోని కొత్తగడికి చెందిన శేఖర్ ఏర్పాటు చేసిన నూతన మీ సేవ కేంద్రాన్ని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా కొత్తగడి లో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయడం వళ్ళ ప్రజలకు చాలా మేలు జరుగుతుందని ఈ సదుపాయాన్ని ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మురళి, నాయకులు రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్,మిర్యానం సురేష్,ఉస్మాన్ శంకర్,నాగేష్,రాజు, జావీద్, తదితరులు పాల్గొన్నారు.



మీసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుధాకర్ రెడ్డి

# మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 21): కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన పట్నం అంబయ్యగౌడ్ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్తో పాటు వైస్ చైర్మన్ ఆకారం వేణును కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్రెడ్డి, వెంకటయ్యగౌడ్, గోపాల్రెడ్డి, సాయిలు తదితరులు శాలువాలతో సన్మానించారు.

